అక్షర దర్బార్
voice of the people
www.aksharadarbar.com
వెల ₹5
మంగళవారం 05, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :230 | పేజీలు :05

ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి

- రూ. 18 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన పుల్లయ్య
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేగళ్లలో ఘటన

05

దేశంలో బలంగా కుల వివక్ష..

- అన్ని రంగాల్లోనూ వేళ్లూనుకొని ఉంది..
- తెలంగాణలో కుల గణన దేశానికే ఆదర్శం
- నిజం బయటకు రావొద్దనే వాళ్లే అడ్డుకుంటున్నారు
- ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ..

పూర్తి వివరాలు వెనుకపేజీలో..

ఇక ఎగురొచ్చు!

మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అడుగులు

02

వరంగల్ జిల్లా ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలోనే సాకారం కానుంది. జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ లిమిటెడ్ వరంగల్ మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు అంగీకరించింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి త్వరలోనే మామునూరు ఎయిర్ పోర్ట్ పనులు ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ మర్రిచెన్నా రెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలు వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధిపై కూలంకుషంగా చర్చించారు. మామునూరు ఎయిర్ పోర్టు, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, ఇన్నర్ రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్), అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్), అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాజీపేట రోడ్ ఓవర్ బ్రిడ్జ్, భద్రకాళి దేవాలయ మాఢవీధుల పనుల పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత, కుడా పరిధి విస్తరణ, జీడబ్ల్యూఎంసీ మాస్టర్ ప్లాన్ తదితర అంశాలపై మంత్రులు విస్తృతంగా చర్చించారు. –అక్షరదర్బార్, వరంగల్

విజన్-2050

- వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం
- యుద్ధప్రాతిపదికన ఎయిర్ పోర్ట్ పనులు
- 41 కిలో మీటర్ల పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు..
- మూడు దశల్లో నిర్మాణం
- వీలైనంత త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

* వరంగల్ అభివృద్ధిపై రాజధానిలో విస్తృతస్థాయి సమావేశం

05

- ఓరుగల్లు ప్రజలకు తీపి కబురు అందించిన మంత్రి కొండా సురేఖ
- వరంగల్ ప్రజల చిరకాలవాంఛ మామునూరు ఎయిర్ పోర్టు కల సాకారం కానుందని వెల్లడి
- ప్రయాణికుల సర్వీసులతో పాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి సీఎంతో చర్చిస్తానని ప్రకటన
- జీఎంఆర్ సంస్థ అంగీకారం తెలిపినట్లు స్పష్టం
- అత్యుత్తమ నగరంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటన
- జీడబ్ల్యూఎంసీ మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఎంఏయూడీ ముఖ్య కార్యదర్శికి ఆదేశాలు

క్యాబిన్ల మాడిఫికేషన్!

- ఆగని బొగ్గు లారీల ఓవర్ లోడ్ దందా
- ఓవర్‌లోడ్ కోసం ప్రత్యేకంగా క్యాబిన్ల మాడిఫికేషన్
- చలనం లేని సంబంధించిత శాఖల అధికారులు
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

03

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలోని తాడిచర్ల ఓపెన్ కాస్ట్‌లో పారిశ్రామిక వ్యవస్థ పాలిస్తున్నది. అధికారులను, రాజకీయ నాయకులను, మీడియాను గుప్పిట్లో పెట్టుకుని వ్యవస్థను తోలు బొమ్మలా ఆటడిస్తున్నది. నిబంధనలకు విరుద్ధంగా క్యాబిన్లను మాడిఫికేషన్ చేసి ఓవర్ లోడ్ తో బొగ్గును లారీల్లో తరలిస్తున్నారు. నిత్యం ఇంతమేర ఓవర్ లోడ్ మాఫియా నడుస్తుండగా వారిచ్చే మామూళ్ల కిక్కు నుండి అధికారులు తేరుకోలేకపోతున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. – అక్షరదర్బార్, కాటారం

సర్వం సిద్ధం

- రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా కుటుంబ సర్వే
- సమగ్ర వివరాలు సేకరించనున్న అధికారులు
- 150 ఇళ్లకు ఒక ఎన్యూమరేషన్ బ్లాక్..
- విధుల్లో 80 వేల మంది సిబ్బంది, ప్రైమరీ స్కూల్ టీచర్స్..
- ఈనెల 30 వరకు ఒంటిపూట బడులు

05

మంగళవారం
05.11.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

- ఓరుగల్లు ప్రజలకు తీపి కబురు అందించిన మంత్రి కొండా సురేఖ
- వరంగల్ ప్రజల చిరకాలవాంఛ అయిన మామునూరు ఎయిర్ పోర్టు కల సాకారం కానుందని వెల్లడి
- ప్రయాణికుల సర్వీసులతో పాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి సీఎంతో చర్చిస్తానని ప్రకటన
- జీఎంఆర్ సంస్థ అంగీకారం తెలిపినట్లు స్పష్టం
- అత్యుత్తమ నగరంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటన
- జీడబ్ల్యుఎంసీ మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఎంఏయూడీ ముఖ్య కార్యదర్శికి ఆదేశాలు
- ఈ నెలలో కాళోజీ కళాక్షేత్రం సీఎం ప్రారంభిస్తారన్న మంత్రి

ఇక ఎగరొచ్చు!

మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అడుగులు

అక్షరదర్బార్, వరంగల్:

వరంగల్ జిల్లా ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలోనే సాకారం కానుంది. జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ లిమిటెడ్ వరంగల్ మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు అంగీకరించింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి త్వరలోనే మామునూరు ఎయిర్ పోర్ట్ పనులు ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ మర్రిచెన్నా రెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలు వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధిపై కూలంకుషంగా చర్చించారు. మామునూరు ఎయిర్ పోర్టు, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, ఇన్నర్ రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్), అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్), అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాజీపేట రోడ్ ఓవర్ బ్రిడ్జ్, భద్రకాళి దేవాలయ మాఢవీధుల పనుల పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత, కుడా పరిధి విస్తరణ, జీడబ్ల్యుఎంసీ మాస్టర్ ప్లాన్ తదితర అంశాలపై మంత్రులు విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కె.నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద, ప్రావీణ్య, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ వరంగల్ నగర పురోభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో వరంగల్ ప్రజల చిరకాల వాంఛ అయిన మామునూరు ఎయిర్ పోర్ట్ త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. ఇప్పటికే జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్యాసింజర్ సర్వీసులతో పాటు కార్గో సేవలు అందించే దిశగా మామునూరు ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసేలా ముఖ్యమంత్రితో చర్చిస్తామని మంత్రి సురేఖ చెప్పారు. ఇందుకు అవసరమైన భూసేకరణపై మంత్రులు చర్చించారు. కార్గో సర్వీసులు అందుబాటులోకి వస్తే కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఉత్పత్తుల రవాణాకు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తల రాకపోకలకు ఉపయుక్తంగా వుండి వరంగల్ నగర పురోగతి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఊతంగా నిలుస్తుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

దశలవారీగా ఓఆర్ఆర్

ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను తమ ప్రభుత్వం కొలిక్కి తెచ్చి చేతల ప్రభుత్వంగా నిరూపించుకున్నదని మంత్రి సురేఖ తెలిపారు. జీడబ్ల్యుఎంసీ మాస్టర్ ప్లాన్ ను వేగంగా అమలుచేసేలా ప్రత్యేక అధికారిని నియమించాలని మంత్రి సురేఖ, వరంగల్ ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి దానకిషోర్ ను ఆదేశించారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలని, పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను నిర్దేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పనులు కట్టుదిట్టంగా చేపట్టాలని, వీటికి అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు మార్గనిర్దేశనం చేశారు. 41 కిలోమీటర్ల వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మొదటి దశలో 20 కిమీలు, రెండవ దశలో 10 కిమీలు, మూడవ దశలో 9 కిమీల రోడ్డు పనులు చేపట్టేలా ప్రణాళికను అమలు చేయాలని మంత్రులు సూచించారు. ఇందుకు 911 ఎకరాల భూసేకరణ చేయాల్సి వుందని అధికారులు తెలిపారు. భద్రకాళీ దేవాలయానికి అనుబంధంగా వున్న భద్రకాళి చెరువు పూడికతీత పనులను వెనువెంటనే ప్రారంభించాలని మంత్రులు అధికారులకు సూచించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డిపిఆర్ ను వెంటనే సిద్ధం చేసి, వేగంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ నెలలో కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

సెల్ ఫోన్ల రికవరీలో ఉత్తమ ప్రతిభ

- భూపాలపల్లి పోలీసులకు డీజీపీ ప్రశంసా

అక్షరదర్బార్, భూపాలపల్లి: దొంగిలించబడిన, పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా మంగళవారం ప్రశంసా పత్రం అందుకున్నారు. జిల్లా పరిధిలో 2023 ఏప్రిల్ నుండి 2024 అక్టోబర్ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు 484 సెల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. సెల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్ర డీజీపీ జితేందర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేను, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రశంసా పత్రాన్ని డీజీపీ భూపాలపల్లి జిల్లా సీఈఐఆర్ పోర్టల్ నోడల్ ఆఫీసర్, సీసీఎస్ ఇన్ స్పెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ సెల్ ఫోన్ దొంగతనాల నుంచి విముక్తి కల్పించడానికి డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సీఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబడుతున్నట్లు చెప్పారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

భూపాలపల్లి పోలీసులను అభినందిస్తున్న డీజీపీ

హామీలను అమలు చేయాలి

లేకుంటే ప్రజలు మీకు చుక్కలు చూపిస్తారు

మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి

అక్షర దర్బార్, శాయంపేట : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో మాజీ సర్పంచ్ పోతూ సుమలత రమణారెడ్డి నూతన గృహ ప్రవేశానికి కొన్ని అనివార్య కారణాలవల్ల హాజరు కాలేదు. మంగళవారం సుమలత రమణారెడ్డి గృహప్రవేశాన్ని సందర్శించి, కార్యకర్తలను కలుసుకొని విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి విశ్వసనీయతను చాటుకోవాలని అదేవిధంగా ప్రస్తుతం ప్రజలకు మీరు చుక్కలు చూపిస్తున్నారని ఇంకొక ఏడాది అయితే ప్రజలే మీకు చుక్కలు చూపిస్తారని మాజీ స్పీకర్ మధుసూదన చారి అన్నారు. తెలంగాణలో ఆరాచక పాలన కొనసాగుతుందని తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి వర్గం 10 మాసాల కాలంలో ప్రజలకు చుక్కలు కనబడుతున్నాయని అన్నారు. తక్షణమే సర్పంచ్ల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సింగారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దూలం నాగరాజుగౌడ్, సతీష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ స్పీకర్ మధుసూదనాచారి

క్యాబిన్ల మాడిఫికేషన్!

- ఆగని బొగ్గు లారీల ఓవర్ లోడ్ దందా
- ఓవర్ లోడు కోసం ప్రత్యేకంగా క్యాబిన్ల మాడిఫికేషన్
- ఓవర్ లోడుపై చలనం లేని అధికారులు
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

అక్షరదర్బార్, కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని తాడిచర్ల ఓపెన్ కాస్ట్లో పారిశ్రామిక వ్యవస్థ పాలిస్తున్నది. అధికారులను, రాజకీయ నాయకులను, మీడియాను గుప్పిట్లో పెట్టుకుని వ్యవస్థను తోలు బొమ్మలా ఆటడిస్తున్నది. నిబంధనలు తమకు అసలే చెల్లవంటూ ఏఎమ్మార్, లారీ ట్రాన్స్పోర్టు అసోసియేషన్ వ్యక్తులు ఒంటిచేత్తో వ్యవస్థనే శాసిస్తుండగా చూస్తుండడం అందరి వంతు అవుతున్నది. నిత్యం ఇంతమేర ఓవర్ లోడ్ మాఫియా నడుస్తుండగా వారిచ్చే మామూళ్ల కిక్కు నుండి అధికారులు తేరుకోలేకపోతున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతీ రోజు వందలాది ఓవర్ లోడ్ బొగ్గు లారీలు కండ్ల ముందే బాజాప్తా పోతున్నా అధికారులు కళ్లులేని కబోదుల్లా వ్యవహరిస్తున్న వ్యవహారమంతా ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. బొగ్గుని ఓవర్ లోడ్ తో తరలిస్తూ లక్షల్లో సంపాదనను సమకూర్చుకుంటుండగా ప్రశ్నించాల్సిన వ్యవస్థ కొమ్ముకాయడంపై ఇక్కడంతా అందరికీ అందిన ద్రాక్ష పండునే అంటూ పలువురు ఛమత్కరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం నుండి సాయంత్రం అక్షర దర్బార్ స్వయంగా వీక్షిస్తుండగానే వందలాది లారీలు దర్జాగా ఓవర్ లోడ్తో వెళ్తున్న క్రమంలో సమయం, తేదీలతో సహా ఫోటో క్యాప్చర్ చేసి మీ ముందు పొందుపర్చడమైనది.

ఓవర్ లోడు కోసం క్యాబిన్ల మాడిఫికేషన్

బొగ్గుని ఓవర్ లోడ్ దందాకు లారీలు క్యాబిన్ సరిపోవట్లేదని ట్రాన్స్ పోర్టు కాంట్రాక్టర్లు కొత్త పంథాను రూపొందించుకున్నారు. ఏకంగా లారీల క్యాబిన్లనే మార్చుకుని యథేచ్ఛగా దందాను కొనసాగించడం విశేషం.లారీ క్యాబిన్ల పైన రెండు, మూడు స్టెప్పుల హైట్ తో పట్టీలు చేయించి ఓవర్లోడ్ ను యథేచ్ఛగా తీసుకుపోతున్నారు.

చలనం లేని అధికారులు

గత కొన్నేళ్లుగా తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండి ఓవర్ లోడ్తో ఓవర్ చేస్తున్న కాంట్రాక్టర్లను కట్టడి చేయాల్సింది ఉండగా సంబంధిత శాఖల అధికారుల్లో చలనం లేకుండా పోయిందనే వాదనలు వినిపిస్తున్నాయి. చలనం లేకుండా ఉండడానికి ఏక వాఖ్యమేనని దానిపేరే మామూళ్ల దాటున మతలబు అంటూ పలువురు వ్యంగ్యాస్త్రాలు విసురుతున్నారు. ప్రతీ స్టేషన్,ప్రతీ రెవెన్యూ,ప్రతీ పొలిటీషియన్, కొందరు సంఘాలు,మరికొంత మంది మీడియా సహకారం ఫుల్లుగా ఉంటుందని ఈక్రమంలోనే నెలానెలా జీతంలా ఓ సిస్టంను తయారు చేసినట్లు పలువురు చెబుతున్నారు. ముఖ్యంగా రవాణా శాఖ అధికారులకైతే నెలనెలా హ్యాజ్ ఎమౌంట్ ఉంటుందని బొగ్గు లారీల వైపు కన్నెత్తి చూడరనే మంచి పేరు ఉంది.అదే ఇసుక లారీల ఓవర్ లోడ్ పై దృష్టి సారించే సదరు రవాణ శాఖ అధికారి బొగ్గు ఓవర్ లోడ్ విషయంలో మాత్రం సవతి ప్రేమ చూపిస్తూ కానివ్వండి నేనున్నాననే పరోక్షపు ఆదేశాలిస్తున్నట్లు సమాచారం. ఇలా ఏఎమ్మార్, లారీ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ కాంట్రాక్టర్లు కుమ్మక్కై అధికారులు, ప్రజాప్రతినిధులను మెయింటేన్ చేస్తున్న తీరు ప్రతి ఒక్కరూ ముక్కున వేలేసుకునేలా చేస్తుంది.

ఏకంగా లారీల క్యాబిన్లను మారుస్తుకుని దందా నడిపిస్తుండగా ఇక మనం అర్థం చేసుకోవచ్చు బొగ్గు ఓవర్ లోడ్ దందా ఏమేర నడుస్తుందోనని. బొగ్గు ఓవర్ లోడ్ పట్టీల పరిధి సైతం దాటుతుండగా పైన చిన్నపాటి గుట్టలనే లారీలపై వేసుకుని పోతున్నట్లుగా ఓవర్ లోడ్ దర్శనమిస్తుండడం గమనార్హం. ఇంత బాహాటంగానే క్యాబిన్లను మార్చుకుంటూ ఓవర్లోడ్ దందా ను సాగిస్తుండగా ఎవరూ ఎందుకు పట్టించుకుంటలేరో అర్థం కాని అయోమయ పరిస్థితులు ఈ జిల్లాలోనే ఏర్పడుతున్నాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతున్నది.

ఆగని బొగ్గు లారీల ఓవర్ లోడ్ దందా

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

అక్షర దర్బార్,కాటారం : కాటారం మండలకేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ కళాశాలలోని ల్యాబ్ గదిలో రూ.66 వేల విలువ చేసే టీవీ దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తిని సీసీ కెమెరాల ద్వారా పట్టుకుని అరెస్ట్ చేసినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ వెల్లడించారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..కాటారం మండల కేంద్రంలోని గంటగూడెంకు చెందిన గంట పరిపూర్ణం ఇదివరకే గంజాయి కేసులో జైలుకి వెళ్లి బెయిల్ పై తిరిగివచ్చాడు.ఈ క్రమంలో జల్సాల కోసం ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలలో తాళం పగులగొట్టి దొంగతనానికి పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు ఎస్సై వెల్లడించారు. నిందితుడిపై 2022వ సంవత్సరంలో ట్రాక్టర్ బ్యాటరీ దొంగతనం కేసు సైతం ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రమాణ స్వీకారానికి తరలిరావాలి

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్

అక్షర దర్బార్, తొర్రూరు : తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి భారీగా తరలిరావాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 7న (గురువారం) జరిగే ప్రమాణస్వీకార మహోత్సవానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా మండలంలోని కంటాయపాలెం, చికటాయపాలెం గ్రామాల్లో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసి డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మాజీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి, వెలుగు మహేశ్వరి పాల్గొన్నారు.

పరకాలలో టేస్టీ గోల్డ్ వారి

గోల్డ్ బెస్ట్ ఆఫర్..

ఐదు గ్రాముల గోల్డ్ కాయిన్ అందుకున్న సామర్ల భిక్షపతి

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో టేస్ట్ గోల్డ్ వారి బెస్ట్ ఆఫర్ కార్యక్రమం టేస్ట్ గోల్డ్ డిస్ట్రిబ్యూటర్ యర్రం రవీందర్, జూలూరు భిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. టేస్ట్ గోల్డ్ అక్టోబర్ నుండి కొనుగోలు చేసిన వారికి లక్కీ డ్రా లో విజేతలకు పరకాల పట్టణంలో మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సేల్స్ ఏరియా మేనేజర్ స్వామి మాట్లాడుతూ.. ఫెస్టివల్ ఆఫర్లో భాగంగా అక్టోబర్ నుండి నవంబర్ వరకు ప్రతి శనివారం డ్రా ద్వారా 54 మందిని విజేతలుగా ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. మొదటి, రెండవ బహుమతులు ఐదు గ్రాముల బంగారం కాయిన్, మూడో బహుమతి 55 ఇంచెస్ టీవీ, 4వ బహుమతి 270 లీటర్ ఫ్రిడ్జ్ అదేవిధంగా 50 మందికి 50 గ్రాముల వెండి కాయిన్స్ బహుమతిగా అందజేస్తున్నట్లు తెలిపారు. పరకాల పట్టణానికి చెందిన సామర్ల చక్రపాణికి ఐదు గ్రాముల గోల్డ్, 50 గ్రాముల వెండి లావణ్య, రేపాక రాకేష్, నవ్య, దివ్య, మధుకర్, శివ కృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో కిరాణ వర్తక అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, పరకాల పట్టణ కిరాణా వర్తకులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎర్రం రవీందర్, భిక్షపతి

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఉద్యోగ అవకాశాలు కల్పించండి

జెన్ కో సీఈ ప్రకాష్ కి వినతి పత్రం అందజేస్తున్న భూనిర్వాసితులు

- డేంజర్ జోన్ లో ఉన్న మమ్మల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- జెన్ కో సీఈతో భూ నిర్వాసితుల గోడు

అక్షర దర్బార్, మల్హర్ : జెన్ కో లో ఉద్యోగావకాశాలు కల్పించి ఆదుకోవాలని తాడిచర్ల, కాపురం గ్రామాల భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో భూనిర్వాసితులు జెన్ కో సీఈ ప్రకాష్ ను మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భాంగా వారు మాట్లాడుతూ.. బొగ్గు తవ్వకాల కోసం భూసేకరణ చేస్తున్న సమయంలో గ్రామస్తులు, రైతులతో సమావేశం ఏర్పాటు చేసిన తాడిచర్ల గ్రామంలోని నిరుద్యోగులకు జెన్కోలో మూడు వేల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, వాటిని నేటి వరకు అమలుపరచలేదని, మా జీవనోపాధికి ఆధార మైన భూములను కోల్పోయి ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని, అధికారులు గతంలో చెప్పిన మాదిరిగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని వారు కోరారు. డేంజర్ జోన్ లో మమ్మల్ని సురక్షిత ప్రాంతాలకి తరలించాలని కోరారు. కార్యక్రమంలో తాడిచర్ల కాపురం గ్రామాల భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి, కార్యదర్శి తాండ్ర సంతోష్ కుమార్, ముఖ్య సలహాదారు ఇందారపు ఎల్లయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగూర్ల వెంకటేశ్వర్లు

సర్వేలో 'ఆరె' అని రాయించండి

ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన చేపడుతున్న నేపథ్యంలో ఆరె కులస్తులు తమ కులం పేరును 'ఆరె' అని రాయించాలని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం హన్మకొండలోని నాగూర్ల నివాసంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఆరె సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం కోసం ప్రభుత్వం కుల గణన చేపడుతోందని, ఆరె కులస్తులంతా గమనించాలని అన్నారు. ఆరె సంక్షేమ సంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోర్తాల చందర్ రావు మాట్లాడుతూ.. ఆరె కులంపై సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయాలని అన్నారు.

ఘనంగా నాగుల చవితి

అక్షర దర్బార్,మహాదేవపూర్:మండలంలో నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో ఉన్న పుట్ట వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి నాగమయ్యకు పసుపు, కుంకుమ, పాలు పండ్లు నైవేద్యంగా సమర్పించారు.

కోటంచలో..

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్తీక పౌర్ణమి లో భాగంగా మంగళవారం నాగుల చవితి సందర్భంగా మహిళా భక్తులు కోటంచ దేవాలయంలో ఉన్న నాగమయ్య పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న మహిళలు

మాట్లాడుతున్న సోద అనిత రామకృష్ణ

సర్వే చరిత్రాత్మకం

మున్సిపల్ చైర్ పర్సన్ సోద

అక్షర దర్బార్, పరకాల : ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే చారిత్రాత్మకమని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలోని 6, 7, 20వ వార్డుల్లో ప్రజలకు అవగాహన కల్పించి, సర్వేను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో 7వ వార్డ్ కౌన్సిలర్ నల్లెల జ్యోతి అనిల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న బుర్ర దేవేందర్ గౌడ్

కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి

బుర్ర దేవేందర్ గౌడ్

అక్షర దర్బార్, పరకాల : ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని నడికూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ కోరారు. నడికూడ మండల కేంద్రంలో మంగళవారం గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ల నవీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా దేవేందర్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఈ నెల 6 నుండి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి కుటుంబం యొక్క పూర్తి వివరాలను సర్వే చేయడానికి అధికారులు వస్తున్నారని వారందరికీ ప్రజలు సహకరించి పూర్తి వివరాలను అందజేయాలని కోరారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, గ్రామ ప్రధానకార్యదర్శి జీల శ్రీనివాస్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి యుగేందర్, ఇందిరమ్మా కమిటీ సభ్యులు రావుల సురేష్, దుప్పటి సదానందం, జీల కుమార్, నీలాటి రజిత, అప్పం రేణుక,బూత్ సభ్యులు దుప్పటి అనిల్, అల్లూరు బాబు, నీరాటి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి

అక్షర దర్బార్,మహాదేవపూర్: మండలంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ నివాస స్థలాలు కేటాయించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహాదేవపూర్ తహసీల్దార్ రమేష్ రాథోడ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఇతర కులాలకు సంబంధించిన చాలామంది నిరుపేదలకు ఇంటి స్థలాలు లేవని, వారందరికీ ప్రభుత్వం ఇంటి స్థలాలను అందివ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల రామయ్య, మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,సంయుక్త కార్యదర్శి రాములు,సురేష్, మల్లయ్య పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పేదలకు అండ ఇందిరమ్మ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాణాల శ్రీనివాస్

అక్షర దర్బార్, నర్సంపేట: సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాణాల శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 16వ వార్డులో లబ్ధిదారులు తోట సిద్ధూ, పాలడుగుల సాంబయ్యకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ కౌన్సిలర్ గండి గిరిధర్ ఆధ్వర్యంలో బాణాల శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఖర్చు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోగుల ప్రవీణ్, బాణాల భాస్కర్, హనుమకొండ రాము, పోగుల రాకేష్ ,అనపర్తి సతీష్ ,బరిగెల సురేష్ పాల్గొన్నారు.


లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అక్షర దర్బార్ voice of the people
మంగళవారం
05.11.2024
www.aksharadarbar.com

సర్వం సిద్ధం..

- రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా కుటుంబ సర్వే
- సమగ్ర వివరాలు సేకరించనున్న అధికారులు
- 150 ఇళ్లకు ఒక ఎన్యుమరేషన్ బ్లాక్..
- విధుల్లో 80 వేల మంది సిబ్బంది, ప్రైమరీ స్కూల్ టీచర్స్..
- ఈనెల 30 వరకు ఒంటిపూట బడులు

అక్షరదర్బార్, వరంగల్: రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభంకానున్నది. మొత్తం 75 ప్రశ్నలతో సుమారు 25 రోజులపాటు ఈ సర్వే చేయనున్నారు. సర్వేకు వెళ్లే గణకులు ఇంటింటికీ వెళ్లి 56 ప్రధాన ప్రశ్నలు అడగనున్నారు. కొన్నింటికి అనుబంధ ప్రశ్నలు వేసి సమాచారాన్ని సేకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలు నమోదు చేస్తారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరి ఫోన్ నంబర్, పని నమోదు చేయనున్నారు. విదేశాలు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కుటుంబసభ్యుల వివరాలూ నమోదు చేస్తారు. ఏ కారణంతో వలస వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించేలా ప్రశ్నలు రూపొందించారు. ప్రజలు తీసుకున్న రుణాలపై ప్రత్యేకంగా మూడు ప్రశ్నలు వేయనున్నారు. కుటుంబ సభ్యులందరి స్థిర, చరాస్తుల వివరాలు సేకరించనున్నారు. ఈ సర్వేకు నోడల్ విభాగంగా ప్రణాళికశాఖ వ్యవహరించనున్నది. కలెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సర్వేలో జిల్లా, మండల నోడల్ అధికారులు.. ఎన్యూమరేషన్ బ్లాక్‌లను గుర్తించనున్నారు. ఈ కుటుంబ సర్వేలో సుమారు 80 వేల మంది పాల్గొనున్నారు. సర్వే పూర్తయిన ఇంటిగోడపై స్టిక్కర్ అతికించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది.

రేపటి నుంచి ఒంటిపూట బడి..

తెలంగాణలో రేపటి నుంచి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలు ఒంటి పూట నడవనున్నాయి. ప్రైమరీ స్కూల్స్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పని చేస్తాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లకు ఇది వర్తించనుంది. కుల గణన సర్వేలో ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొంటున్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. ఈనెల 30 వరకు సర్వే పూర్తిచేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. హైస్కూళ్లలోని ఉపాధ్యాయులను మినహాయించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 36,559మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, 3,414 మంది ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సర్వేలో పాల్గొననున్నారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

అక్షర దర్బార్, కేసముద్రం : పురుగుల మందు తాగి ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన కేసముద్రం మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం మండలం విలేజ్ కేసముద్రం చైతన్య నగర్ కాలనీకి చెందిన కొమ్ము ముత్తమ్మ(63) వ్యవసాయ కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తుండేది. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతోంది. ఈ క్రమంలో సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, గమనించిన కుటుంబ సభ్యులు మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ బాధితుడికి అందజేత

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండలంలోని ఇప్పల బోరు గ్రామానికి చెందిన పిట్టల సత్యం కొద్దిరోజుల క్రితం తన ఫోను పోగొట్టుకోగా కాళేశ్వరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కాళేశ్వరం ఎస్సై చక్రపాణి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఐఎంఈఐ నెంబర్ ను బ్లాక్ చేసి ఫోన్ రికవరీ చేసి మంగళవారం బాధితునికి అందజేశారు. పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

కిసాన్ క్రెడిట్ కార్డుకు దరఖాస్తు చేసుకోండి

వెటర్నరీ డాక్టర్ రాజబాపు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండలంలోని వాడి రైతులు గొర్రెలు మరియు మేకల పెంపకం దారులు కిసాన్ క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని మహాదేవపూర్ వెటర్నరీ డాక్టర్ రాజబాపు తెలిపారు. పశు సంపద కలిగిన ప్రతి రైతు 1లక్ష 60 వేల రూపాయల వరకు ఎలాంటి సెక్యూరిటీ లేకుండా ఈ కార్డు ద్వారా రుణం పొందవచ్చని అన్నారు. వారికి ఎలాంటి భూమి లేకుండా పాడి పశువులు గొర్రెలు మేకలు కోళ్ల పెంపకం దారులు అయి ఉండాలని ఒకవేళ వారు వ్యవసాయ పంట రుణం తీసుకోవాలనుకుంటే 3 లక్షల రూపాయల వరకు రుణాలు పొందవచ్చని ఈ దరఖాస్తు ఫారం లు పశు వైద్యుని దగ్గర లభించునని ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

శ్రీ వివేకవర్ధినిలో దాశరథి వర్ధంతి..

నివాళులర్పించిన కరస్పాండెంట్, విద్యార్థులు

అక్షర దర్బార్, కేసముద్రం : మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మంగళవారం దాశరథి కృష్ణమాచార్యుల వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రయాకాంతం గౌడ్ దాశరథి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ గొంతును తన సాహిత్యం ద్వారా వినిపించిన మహాకవి దాశరథి అని కొనియాడారు. కార్యక్రమంలో గడ్డమీది నవీన్ కుమార్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న కరస్పాండెంట్, విద్యార్థినులు

ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి

- రూ. 18 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన పుల్లయ్య
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేగళ్లలో ఘటన

అక్షరదర్బార్, కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేగళ్ల పంచాయతీ సెక్రటరీ పుల్లయ్య ఏసీబీ వలకు చిక్కాడు. రూ. 18 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. కొత్త ఇంటి నిర్మాణానికి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం లంచం డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. నిందితుడిపై కేసు నమోదుచేసి ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.

విజన్-2050

- వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం
- యుద్ధప్రాతిపదికన ఎయిర్ పోర్ట్ పనులు
- 41 కిలోమీటర్ల పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు..
- మూడు దశల్లో నిర్మాణం
- వీలైనంత త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి
- వరంగల్ అభివృద్ధిపై రాజధానిలో విస్తృతస్థాయి సమావేశం

అక్షరదర్బార్, హైదరాబాద్: గొప్ప చారిత్రక నేపథ్యం ఉన్న వరంగల్ నగర అభివృద్ధికి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 2050 జనాభాను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ తుదిదశకు చేరుకుందని, త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేస్తారని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలు, వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి కార్యక్రమాలపై దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌కు అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 41 కిలోమీటర్ల పరిధి ఉన్న వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మూడు దశల్లో చేపట్టాలని మొదటి దశలో 20 కిలో మీటర్లు, రెండవ దశలో 11 కిలోమీటర్లు, మూడవ దశలో 9 కిలోమీటర్లు చేపట్టాలన్నారు. వరంగల్ జిల్లాలో ఎయిర్ పోర్ట్ రాబోతోందని, వీలైనంత త్వరగా పనులను ప్రారంభించి ఏడాదిలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలన్నారు. 382 ఎకరాల పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన భద్రకాళి చెరువులో పేరుకుపోయిన పూడికను తీయాలని, పనులను రేపటి నుంచే మొదలు పెట్టాలని సూచించారు. మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన కంపెనీలు తప్పనిసరిగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను పొంగులేటి ఆదేశించారు.